విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 05, మే 2023

టిప్పర్ సీజ్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నెమకల్లు గ్రామ శివారులోని కొండలు నుంచి కంకరను బళ్లారికి తరలిస్తుండగా గురువారం ఉదయం అనంతపురం విజిలెన్స్ సిఐ రామారావు సీజ్ చేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు నెమకల్లు కొండల నుంచి బళ్లారికి చెందిన కెఏ 28 డి 8711 నెంబర్ గల వాహనం నుంచి ఓవర్ లోడ్ తో కర్ణాటక కంకర ను తర్లీస్తున్నాడాగా సిజ్ చేశామన్నారు.

వైభవంగా విగ్రహ ఊరేగింపు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్యహాల్ గ్రామంలో ఉలిగమ దేవి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా రెండవ రోజు గురువారం విశేష పూజలు జరిగాయి. పంచామృత అభిషేకం, చండీ పారాయణం, చండీ హెూమం నిర్వహించి మహా మంగళహార దీక్ష తిరిగి సాయంత్రం 101 కలశాలతో అమ్మవారి విగ్రహమును గ్రామంలో ఊరోగింపుతో గ్రామ ఉత్సవం నిర్వహించారు. తిరిగి అమ్మవారికి ధ్వజస్తంభమునకు, శిఖ శిఖర ప్రదోష కార్యక్రమం, మహాస్థాపనము, దీక్ష హెూమం, పూజ నిర్వహించారు. నేడు శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారి విగ్రహమును ప్రతిష్టించున్నారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని ఉండబండ గ్రామానికి చెందిన తెదేపా యువ కార్యకర్త బంగి చందు దుర్గా భవాని వివాహ కార్యక్రమానికి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఉండబండ వీరభద్ర స్వామి దేవస్థానంలో జరుగుచు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తెదేపా యువనేత వన్నూరు స్వామి, రమేష్, మహారాజ్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పూడికతీత

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: పట్టణంలోని ప్రాంతాలు ముంపుకు గురికాకుండా రాగల వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని పట్టణం లోని ప్రధాన కాలువలలో జెసిబి ద్వారా పూడిక తీత పనులను చేపట్టడడం జరిగింది. ఇందులో బాగముగా మునిసిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి ఎవిఆర్ స్కూల్ వెనుక ,పాత మీసేవ సెంటర్ వద్ద జరుగుతున్న కాలువ పూడిక తీయు పనులనుపర్యవేక్షించడం జరిగింది. ఈ పూడికతీత పనులను కార్యాలయ సిబ్బంది అందరూ అక్కడే ఉండి పనులను పూర్తి చేయించాలని సిబ్బందిక "సూచించారు. ఈ కార్యక్రమములో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ జగదీష్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తల తో కలిసి ర్యాలీగా తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర నియోజకవర్గ మామిడి మొక్కజొన్న మిరప వేరుసెనగ తదితర పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకొని న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, తలారి సత్తి, వీరితోపాటు తెదేపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపు ను సద్వినిగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: సమ్మర్ క్యాంపు ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమా మోహన్ రెడ్డి తెలిపారు. కొత్త చెరువులోనే శాఖా గ్రంథాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆనంతరం రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించడం ముఖ్యమని, గ్రంథాలయ అధికారి జయరాం ను ఆదేశించారు. ఈ మే నెల ఎనిమిదవ తారీకు నుండి జూన్ 16వ తారీఖు వరకు నిర్వహించు వేసవి విజ్ఞాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ యల్. యం. మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, వైసీపీ నాయకుడు వాల్మీకి శంకర్, పి. ఏ. గోవిందు, గ్రంథాలయ పాఠకులు బసవయ్య, రామచరి, శంకర్, సిబ్బంది వెంకటరమనప్ప, మున్నీర్ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గోరంట్ల: పంచాయతీ పరిధిలో ఉన్న గుమ్మయ్య గారి పల్లిలో వెలసిన మారెమ్మ దేవి ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో5వ తేది ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ ఆలయపూజారి దేవరాజు స్వామి మాట్లాడుతూ...... గుమ్మయ్య గారి పల్లి మారెమ్మ దేవి ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో5వ తేది శుక్రవారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అనంతపురం పట్టణానికి చెందిన సవేరా హాస్పిటల్ డాక్టర్ల బృందం చే ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని,ఈ హెల్త్ క్యాంప్ నందు గుండె నొప్పి, చాతి నొప్పి ,గుండె దడ ,ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెల్లో మంట, కలగడం, ఛాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం, మరియు కంటి చికిత్సలు, జి ఆర్ బి ఎస్, బి పి, ఈ సి జి, 2డి ఏకో. చేయబడును ఈ అవకాశాన్ని గోరంట్ల మండల ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ దేవి రాజు స్వామి మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

అన్నదాతలను ఆదుకోండి

ఏపీజీబీ బ్యాంకు ఎదుట సీపీఐ నిరసన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఖరీఫ్ పంట రుణాల మంజూరు, రెన్యువల్ విషయంలో బ్యాంకర్లు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వం చొరవ తీసుకొని అన్నదాతలను ఆదుకోవాలని సిపిఐ, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కుందుర్పి మండలం ఎనుములదొడ్డి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వద్ద రైతులతో కలిసి. సీపీఐ, రైతు సంఘం నాయకులు నిరసన చేశారు. గత ఏడాది రైతులు తీసుకున్న పంట రుణాలను వడ్డీ మాత్రమే వసూలు చేసి రెన్యువల్ చేసేలా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక బ్యాంక్ మేనేజర్ దగ్గర ఇదే విషయమై వాదనకు దిగిన సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహదేవ్, వై గోపాల్, రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు హరిదాసు కుందుర్పి మండల కార్యదర్శి శివలింగప్ప మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో పంటలు పండక రైతులు ఇబ్బందులు పాలవుతున్నారని ఈ సందర్భంలో పంట రుణాన్ని మొత్తం చెల్లించడానికి డబ్బులు అధిక వడ్డీలతో తేవాల్సి ఉంటు ందన్నారు. కేవలం వడ్డీ మాత్రమే చెల్లించుకుని పంట రుణాలు రెన్యువల్ చేయాలని కోరారు . ఇదే విషయమై స్థానిక బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రెండు రోజుల్లో నిర్ణయం చెప్తామని తెలిపారు.. సిపిఐ మండల నాయకులు రవి, నాగరాజు, మంజునాథ్, తిప్పయ్య, శ్యామలమ్మ పాల్గొన్నారు.

కుమార్ నాయక్, అనిల్‌ను ఏఐవైఎఫ్ నుంచి తొలగింపు

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: అఖిలభారత యువజన సమైక్య సంఘం నాయకుడు కుమార్ నాయక్ ముందు నుండి పార్టీ కార్యక్రమాలలో సక్రమంగా పాల్గొనడం లేదని పార్టీ నియమాలను పాటించడం లేదని, సమైక్య సంఘానికి కూడా అతను ఆదినుండి పలు వివాదాం శాలు ఎదురు కావడం వల్ల అధిష్టానం తొలగించింది. ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కోట్రెష్ రాయదుర్గం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం లో తాలుక అధ్యక్షుడు గా పనిచేస్తున్న కుమార్ నాయక్, అనిల్ ను పార్టీ నియమ నిబంధనల ఉల్లంఘనలో భాగంగా సస్పెండ్ చేస్తున్నాం అని తెలిపారు. పలు మార్లు హెచ్చరించినా వైఖరిలో మార్పు లేకపోవడంతో జిల్లా కమిటీ పిలుపుమేరకు గురువారం వీరిని సస్పెండ్ చేయడం జరుగింది. ఇకనుంచి ఏఐవైఎఫ్ సంఘానికి గాని వీరికీ గాని ఎటువంటి సంబంధం లేదు. ఇప్పటినుండి అధికారులకు గాని స్కూల్ యాజమాన్యాలకు తెలియజేస్తున్నామని తెలియజేశారు.

అప్రమత్తంగా ఉండండి

6,7తేదీలలోఅకాల వర్ష సూచన

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి

విశాలాంధ్రబ్యూరోఅనంతపురం: ఈ నెల 6,7 తేదీలలో జిల్లాలో అకాల వర్ష సూచన నేపథ్యంలో అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి అకాల వర్షం దృష్ట్యా సన్నాహక చర్యలపై జిల్లాఅధికారు లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల కారణంగా సంభవించే ప్రాణ నష్టం, పశు నష్టం,ఆస్తి నష్టం వివరాలు ఎప్పటి కప్పుడు అందజేయాలన్నారు.ఇందుకోసం అత్యవసర చర్యగా డివిజన్ల వారీగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేస్తూ పత్రికా ప్రకటన జారీ చేయాలని ఆర్డీవోలకు సూచించారు. తహశీల్దార్లు ఇల్లు కూలినష్టం వాటిల్లడం, ప్రాణనష్టం తదితరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎంపిడివోలు త్రాగునీరు, పారిశుద్ధ్యం పై గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని సురక్షితమైన త్రాగునీరు అందించడం, శానిటేషన్ పై దృష్టి సారించాలని తెలిపారు.పారిశుద్ధ్యం పై క్షేత్ర స్థాయి సిబ్బందికి కూడా తగు సూచనలు జారీ చేయాలని డిపిఓనుఆదేశించారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం వివరాలను సంబంధిత మండల వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్లు పంట నష్టం వివరాలను పక్కాగా నమోదుచేయాలన్నారు.వానలు పూర్తిగా నిలిచాక పంటపొలాల్లోకి వెళ్లి ,ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పంట నష్టం వివరాలను సేకరించాలన్నారు.పశు సంవర్ధక అధికారులు కూడా అవసరమైన మందులు సిద్ధం చేసుకోవాలన్నారు.అలాగే పశుగ్రాసాన్ని సైతం సిద్ధం చేసుకోవాలని, పశువులు, గొర్రెలు, తదితరాలు చనిపోతే వాటి వివరాలను సేకరించాలన్నారు. నష్టవివరాలను నమోదు చేసిన తరువాత ఆజాబితాను సోషల్ ఆడిట్ కోసం రైతు భరోసా కేంద్రాలలో తప్పనిసరిగా ఉంచాలని,అందుకు తగ్గ ఆధారాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.వ్యవసాయఅధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ రైతు పొలంలో వేసిన పంటనష్టం వివరాలను మాత్రమే నమోదయ్యేలా చూడాలన్నారు. లేనిది ఉన్నట్టుగా చూపరాదని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి సేకరించిన వరి,పప్పుశనగ లను గోదాములలో భద్రపరచడం, వర్షానికి తడవకుండా టార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచడం చేయాలన్నారు.కోత దశలో ఉన్న పంటలు నష్టపోకుండా రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు చేరవేయాలన్నారు. ఆసూచనలను పత్రికా ప్రకటనల ద్వారా రైతులకు చేరవేయాలని అగ్రికల్చర్ జెడిని ఆదేశించారు.పంట నష్టపరిహారం కోసం వేసిన పంటలకు బదులుగా వేరొక పంటలు నమోదు చేయడం చేయకూడదన్నారు.ఆ విషయంలో ఎలాంటి తేడాలు రాకుండా మండల అధికారులు వ్యవహరించాలన్నారు. అలాగే వాటిని సంబంధిత సహాయ సంచాలకులు మండలాల్లో పర్యటించి పరిశీలించాలన్నారు. అకాల వర్షాల వలన అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని అప్రమత్తం చేసి, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్వో ను కలెక్టర్ ఆదేశించారు.చెరువులు గండి పడే అవకాశం ఉన్నచోట అవసరమైన చర్యలు చేపట్టాలని మైనర్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. స్థానికంగా ఉన్న వాగులు,వంకలు వలన రోడ్లు తెగడం,గ్రామాలకుఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోవడం జరిగితే వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులు వారి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో బియ్యం పంపిణీ చేపడుతున్న దృష్ట్యా గోడౌన్లలో వర్షానికి తడవకుండా డీఎస్ఓ, డిఎం సివిల్ సప్లైస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన చోట, ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నచోట, విద్యుత్ స్తంభాలు పడిపోయినప్పుడు ట్రాన్స్కో మరియు ఎస్పీడీసీఎల్ సిబ్బంది ద్వారా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ఆర్డీవోలు సంబంధిత పోలీసులతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు.సింగనమల,డి.హీరే హాల్ తదితర మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే బోట్లను కూడా సిద్ధంచేసి ఉంచుకోవా లన్నారు. సెలవులు ఉన్న కారణంగా పిల్లలు ఎవరు పెన్నా నది ప్రాంతాల్లో వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అగ్రికల్చర్ జెడి, డిఎస్ఓలు కోఆర్డినేట్ చేసుకునికణేకల్, బొమ్మనహాళ్, హీరే హాల్ మండలాల్లో పంటకోత వివరాలను సేకరించాలన్నారు. అవసరమైతే ఆ పంటలను సమీప గోడౌన్లలో బద్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్ట అంచనాలను పక్కాగా చేపట్టాలని, మండల వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా ఖచ్చితమైన వివరాలను క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించాలన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణకు మొదటి ప్రాధాన్యత

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోకొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం యొక్క అభివృద్ధి సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాబోవు మూడు నెలలు సంబంధించి అజెండా రూపొందించుకొని సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తీర్మానం చేసుకుని ఆమోదించడం జరిగింది. ఎంపీపీ పుష్పావతి భీమ్ రెడ్డి ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి, సిబ్బంది వివరాలను, సకాలంలో మందులు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి అని సిబ్బందికి తెలిపారు. వైస్ ఎంపీపీ మోదుపల్లి సునీత, సర్పంచ్ మోదుపల్లి రామాంజనేయులు, వైసిపి నాయకుడు కరణం భీమిరెడ్డి, డాక్టర్లు హరినాథ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎం పి హెచ్ ఓ తిరుపాల్ నాయక్, సూపర్వైజర్ నాగశంకర్, ఇతర ఆరోగ్య సిబ్బంది, నాయకులు మోదుపల్లి బాబు మలింగ తదితరులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై దర్శనమిచ్చిన నరసింహుడు

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలంలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం నృసింహ జయంతి సందర్భంగా తెల్లవారుజాము నుంచే స్వామివారి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.వివిధ రకాల పూలతో స్వామివారిని అందంగా అలంకరించారు.మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఉదయం స్వామివారు శౌర్య ప్రతాపాలకు ప్రతీకగా నిలిచే సింహాన్ని తన వాహనంగా మలచుకుని శ్రీదేవి భూదేవి సమేతంగా మాడవీధుల్లో స్వామివారు విహరించారు. సింహ వాహనంపై దర్శనమిచ్చిన స్వామివారిని చూసి భక్తులు పులకించిపోయారు. సాయంత్రం స్వామివారు చంద్రప్రభ వాహనంపై దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విజయ్ కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డిని గురువారం ఆలయ అధికారులు,అర్చకులు ఆహ్వానించారు.ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు ద్వారాకనాథ్ తదితరులు అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో కలసి దంపతులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను వారికి అందజేశారు.ఈనెల 10 న మహా రథోత్సవం ఉంటుందని ఆయనతో చెప్పారు. రథోత్సవ కార్యక్రమానికి తప్పక హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఉత్సవాలపై సమీక్ష

బ్రహ్మోత్సవాలుకు సంబంధించి గురువారం ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. గుంతకల్లు ఆర్డీవో రవీంద్ర, డీఎస్పీ నర్సింగప్ప, తాసిల్దార్ షాబుద్దీన్, ఆలయ ఈవో విజయ్ కుమార్ ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈనెల రెండు నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని ఈనెల 10వ తేదీన జరిగే బ్రహ్మ రథోత్సవం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరి సహాయ సహకారాలతో విజయవంతంగా జరిపేందుకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. రథం కూలిపోవడంతో ప్రత్యామ్నాయ రథం ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తలెత్తుకున్న చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ వారు కూడా ప్రత్యేక బస్సులు నడపాలని విద్యుత్ పారిశుద్ధ్యం, వైద్యం, రెవిన్యూ పోలీస్, అగ్నిమాపక, పంచాయతీ సిబ్బంది అందరూ కూడా బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-యాడికి: మండలంలో నెలకొన్న పలు సమస్యలపై తహసిల్దార్ అలెగ్జాండర్ కు యాడికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ,టిడిపి మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు , తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి చరణ్ మాట్లాడుతూ మండలంలో చౌక బియ్యం పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని , రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇళ్ల వద్దకే ఎండియు వాహనాల ద్వారా చౌక బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలు ఉండగా, యాడికి మండలంలో మాత్రం రేషన్ దుకాణాల ద్వారా చౌక బియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఎండియు వాహనాలకు చౌక బియ్యం సరఫరా చేయకున్నా కూడా గత రెండు నెలలుగా బాడుగ చెల్లిస్తున్నారని ఆరోపించి. రెవిన్యూ కార్యాలయం ముందు తెలుగుదేశం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో తహసిల్దార్ అలెగ్జాండర్ మాట్లాడుతూ ఈ నెల నుండి రేషన్ బియ్యం ఎండియు వాహనాల ద్వారా సక్రమంగా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా మూడో విడత రుణమాఫీ సొమ్ముకు సంబంధించి ముఖ్యమంత్రి బటన్ నొక్కి రెండు నెలలు అవుతున్నా కూడా మహిళల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదన్నారు .స్థానిక వెంగమ నాయుడు కాలనీలో ఉన్న వెలుగు కార్యాలయం వద్దకు తెలుగుదేశం నాయకులు చేరుకుని మహిళల రుణమాఫీ సొమ్ము ఎందుకు జమ కాలేదని ఏపీఎం చంద్రశేఖర్ ను వివరణ కోరగా. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని వివిధ కార్పొరేషన్ల ద్వారా ముందుగా బీసీలకు,ఎస్సీలకు మైనారిటీ గ్రూపులకు ఇచ్చిన తరువాత ఓసి గ్రూపులకు జమ చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 200 డ్వాక్రా సంఘాలకు ఇంకా డబ్బులు జమ కావడం లేదన్నారు దాదాపు రెండు కోట్లు, ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాత డ్వాక్రా రుణమాఫీ డబ్బులు మహిళల ఖాతాలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, దడియాల ఆది, బొట్టు శేఖర్, మధురాజు, రామచంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, గోపాల్ నాయుడు, శ్యాంసుందర్ , లక్ష్మణ్ ,రజక శేఖర్, నాగరాజు, విజయ్, నీలకంఠారెడ్డి, రంగస్వామి, ఆంజనేయులు, రమణయ్య, హరి తదితరులు పాల్గొన్నారు

సహకార సంఘ భవనం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-కనేకల్లు: మండలంలోని రాయదుర్గం రోడ్డు నందు ఆదర్శ భారతి రైతు సేవ సహకార సంఘం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామ చంద్రారెడ్డి రిబ్బన్ కట్ చేసి భవనము ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ శుభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవనం భూమి పూజ, ప్రారంభోత్సవం నా చేతుల మీదుగా చేయడం చాలా సంతోషంగా ఉందని, తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి. గ్రామ సర్పంచ్ డాక్టర్ సోమన్న, ఎంపీపీ హెచ్ సంధ్య, జడ్పిటిసి, సర్పంచులు, తాహసిల్దార్ రజాక్ వలి, ఎంపీడీవో పిడి శ్రీనివాసులు, మండల కన్వీనర్, కేశవరెడ్డి, నాగిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ: సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయం నందు 5 రూపాయలకే 74వరోజు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ వద్ద భోజనం ఏర్పాటుచేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. మాట్లాడుతూ పేదల కోసమే అన్న ఎన్టీఆర్ క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని, ప్రతిరోజు ఎంతోమంది పేదవారు కడుపునిండా అన్నము తింటున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, వాసుదేవ రెడ్డి, నాగేంద్ర, శివ నాయక్, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని పేదలకు అన్నాన్ని వడ్డించారు.

వాల్మీకి శంకర్‌కు పరామర్శ

విశాలాంధ్ర-కొత్తచెరువు: వైసీపీ నాయకుడు వాల్మీకి శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎల్ఎం ఉమాదేవి మోహన్ రెడ్డిలు వారి స్వగృహంలో గురువారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొల్ల సూరి, మన్నేరి ప్రసాదు, ఎస్ రామాంజనేయులు, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

గుంత తవ్వారు... పూడ్చడం మరిచారు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పాలికి గ్రామంలోని ప్రధాన రహదారిపై తాగునీటి పైప్ లైన్ మరమ్మత్తులు కోసం జెసిబి ద్వారా గుంతను తవ్వి అధికారులు నిర్లక్ష్యంగా వది లేశారు. నిత్యం ఉరవకొండ నుండి పెంచలపాడు ద్విచక్ర వాహన దారులు, చిన్న పిల్లలు కూడా అందులో పడే ప్రమాదం ఉందని పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 05, మే 2023

స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల కేంద్రంలోని కమ్మపాలెం కొండ కింద కాలనీ, బీసీ కాలనీ, వడ్డే కాలనీ ఈ కాలనీలకు చెందిన వారికి స్మశాన వాటిక లేకపోవడంతో చెరువులోనే శవాలను కననం చేస్తున్నారు. చెరువులో నిత్యం నీరు ఉంటున్నందున నల్ల కొండను తవ్వి రోడ్డు పక్కల శవాలను పూడుస్తున్నారని, తక్షణమే స్థలాన్ని కేటాయించాలని వెంకటరమణప్ప, శివ ప్రసాద్, నాగేందర్, ప్రసాద్, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు తెలిపారు. ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు కమ్మపాలెం కొండ కింద కాలనీలో గురువారం ప్రతి ఇంటా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చౌక ధాన్యపు డీలర్లు సక్రమంగా బియ్యము నిత్యవసర సరుకులు ఇవ్వడం లేదని, గంటల తరబడి లబ్ధిదారులు క్యూలో ఉంటున్నారన్నారు. ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేస్తామని చెపుతున్నారు. కానీ అది ఆచరణ సాధ్యములో అమలు చేయడం లేదన్నారు. రిటైర్డ్ టీచర్ నాగేందర్ ప్రసాద్, సైకిల్ షాప్ బాబా, నాగమణి, శివ, లోకేష్, ఇద్రైతుల్లా తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధి దిశలో ధర్మవరం

ఆర్డీఓ తిప్పే నాయక్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నేడు ధర్మవరం జనాభా అధికంగా ఉన్నందున, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ధర్మవరం అభివృద్ధి దిశలో నడుపుతున్నామని ఆర్డిఓ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆర్డిఓ మాట్లాడుతూ పట్టణంలోని కదిరి గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టడం కు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు గాను కదిరి గేటు వద్ద గల ఇళ్లను కోల్పోయే నిర్వాసి తులకు పలుమార్లు సమావేశాలు నిర్వహించి, కుదిరిన ఒప్పందం ప్రకారం త్వరలోనే ఆర్ఓబి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మొత్తం 130 మంది నిర్వాసితులకు గాను 127 మందికి అవార్డు కూడా పాస్ చేయడం జరిగిందన్నారు. ఇందులో ముగ్గురు కోర్టుకు వెళ్లినందున, వారివి తప్ప మిగిలిన వారందరికీ కూడా చట్ట ప్రకారం అన్ని పనులను సంసిద్ధం చేయడం జరిగిందన్నారు. కాలం మారే కొద్ది, జనాభాను కూడా దృష్టిలో ఉంచుకొని, సమాజంలో కూడా మార్పులు అవసరమని ఇందుకు అనుకూలంగానే పట్టణ ప్రజలకు, వాహనాలకు, ఎటువంటి ఇబ్బంది లేకుండా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున పట్టణం అభివృద్ధి కావాలి అంటే ప్రజల సహాయ సహకారాలు ఎంతో అవసరమని, ప్రజలు కూడా అభివృద్ధి బాటకు శ్రీకారం చుట్టాలని వారు కోరారు.

టమోటా రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఓబులదేవర చెరువు: జిల్లాలోని వివిధ మండలాల్లో అనేక ఎకరాల్లో టమోటా పంట సాగుచేసిన రైతులకు గిట్టుబాటు ధర లభించక టమోటా పంటను పొలాల్లోనే వదిలేస్తున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పూల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ టమోటా రైతులు ఎంతో పెట్టుబడితో పంటలు సాగు చేస్తే తీరా పంట చేతికందే సమయంలో టమోటాలకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వము రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి టమోటా రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘనంగా జడ్పీటీసీ ఉమేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అగళి : స్థానిక జడ్పీటీసీ ఉమేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పార్థసారథి రెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి నడుమ ఘనంగా జరుపుకొన్నారు. తొలుత ఎన్ టి ఆర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా రోడ్డు పక్కన సేదా తీరడానికి బల్లలు(కుర్చీలు) ను గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ లు కుమార్ స్వామి, దాసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జయన్న, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

అమృత మండల సమైక్య సమావేశం

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏ పి ఎం గోపాల్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు గ్రామ సంఘం అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ లోకోష్, మొబైల్ అప్లికేషన్, ఎన్ ఆర్ ఎల్ ఎం ప్రాజెక్టులో మహిళా సంఘాల సభ్యులు యొక్క వివరాలు నమోదు చేయుట, సంఘాల పుస్తక నిర్వహణ, వాటి ఆవశ్యకత, ఆవిర్భావ చరిత్ర తదితర అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అనూష, అశ్వర్థప్ప, శంకర్ నాయక్, రవీంద్ర, హరిప్రసాద్, లక్ష్మీనరసమ్మ, లక్ష్మీకాంత వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష సాధనకై పని చేయండి

విశాలాంధ్ర-బత్తలపల్లి: అధికారులు లక్ష్యసాధన కోసం పని చేయాలని ఎంపీడీవో శ్రీదేవి సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని సచివాలయ విలేజ్ హెల్త్ సెక్రటరీలు, మహిళా పోలీస్, శ్రీ శిశు సంక్షేమ పర్యవేక్షక సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమన్వయంతో పనిచేసి లక్ష్యసాధన కోసం ఖచ్చితమైన నివేదికలు ఇవ్వాలన్నారు. అసంక్ర మిత, సంక్రమిత వ్యాధుల సర్వే లక్ష్యాల్ని పూర్తి చేయాలన్నారు. అలాగే గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు అందించే అన్ని రకాల ఆరోగ్య సేవల్ని పోర్టల్ లో విధిగా అప్ డేట్ చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక వైద్యురాలు తేజశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహుని జయంతి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని సిద్దయ్య గుట్టలో వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా ఆలయ కమిటీ, భక్తాదుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించు కున్నారు. దాదాపు 300 సంవత్సరాలు కిందట వెలసిన ఈ ఆలయానికి భక్తాదులు వందల సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలను చేయించారు. ఉదయము, సాయంత్రము ఈ రెండు పూటలా భక్తాదులు కుటుంబ సమేతంగా ఆలయానికి హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. తీర్థ ప్రసాదాలతో ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని సాయి నగర్ లో గల శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్నారు. ఎంతోమంది పేదలు, అనాథలు తమ ఆకలిని తీర్చుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఆలయ కమిటీ వారు చేస్తున్న సేవలను గుర్తించి, బంధం కృష్ణమూర్తి వారి కుటుంబ సభ్యులు శాశ్వత అన్నదానం రూ .20,500 లను ఆలయ కమిటీ వారికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక పూజలను చేయించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, హేమంతు, వీరనారాయణ పాల్గొన్నారు.

ఉచిత కంటి శిబిరానికి విశేషా స్పందన

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ ఉమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేషా స్పందన లభించింది. మడకశిర నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పార్థసారథి రెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి శిబిరాన్ని ప్రారంభించారు. బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యాధికారులు వైద్యాపరీక్షలు నిర్వహించారు. 370 పైచిలుకు వైద్యపరీక్షలు నిర్వహించగా 150 మందిని శస్త్ర చికిత్స లకు ఎంపిక చేసి బెంగుళూరు ఆసుపత్రికి తరలించారు. జడ్పీటీసీ ఉమేష్, అగలి మండల అధ్యక్షులు కుమార్ స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, రోళ్ళ మండల అధ్యక్షులు దాసి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-చిలుమత్తూరు: మండల కేంద్రంలో గురువారం ఎస్సీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రజలు విరివిగా వస్తూపోతూ ఉంటారని, దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేసి అందులో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. దీంతో ప్రజలు, పోలీస్ వారిపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలీసులు మోహన్ నాయక్, రవి, పవన్ కుమార్, విజయ్ కుమార్, రమణ, పాల్గొన్నారు.

పేరు మార్పు

నేను, SYED JALAALODDIN (పాత పేరు) S/o MYNUDDIN HUSSAINI SYED, నా పుట్టిన తేదీ 19-06-2003, ముస్లిం, D.No..10/83, కుమ్మరపేట, టీచర్స్ కాలనీ, తలుపుల, అనంతపురం జిల్లా, A.P.లో నివాసం వుంటున్నాను. నాకు 09-04-2015న విదేశాంగ మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ PRO ద్వారా నం.Mతో 8048347తో కూడిన భారతీయ పాస్‌పోర్ట్ మంజూరు చేయబడినది మరియు సంబంధిత అధికారులు తగిన విచారణ తర్వాత అదే పాస్‌పోర్ట్ 08-04-2020 నాటికి గడువు ముగిసింది. పేర్కొన్న పాస్‌పోర్ట్‌లో నా పేరు (పాత పేరు) SYED JALAALODDIN (కొత్త పేరు) SAYAD JALALUDDIN అని పేర్కొనబడింది మరియు నా ఎడ్యుకేషనల్ రికార్డ్స్ లో నా పుట్టిన తేదీ 19-06-2003 నుండి 14-07-2003 వరకు పేర్కొనబడింది. అలాగే మా నాన్న పాత పేరు "MYNUDDIN HUSSAINI SYED" నుండి కొత్త పేరు "SAYAD MAINUDDIN" మరియు మా అమ్మ పాత పేరు "FARHAT SULTAN SYED" నుండి కొత్త పేరు "SAYAD PARAHAD SULTHANA". పాస్‌పోర్ట్ రోల్స్ లో నా తల్లిదండ్రుల పేరు, నా పేరు మార్చడానికి మరియు నా పుట్టిన తేదీ మార్చడానికి పైన పేర్కొన్న ప్రచురణ నాకు చాలా అవసరం. అన్ని ప్రయోజనాల కోసం తక్షణ ప్రభావంతో.

అభివృద్ధి పనులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర పుట్టపర్తి: జిల్లాలో రీసర్వే, భూ సేకరణ పనులతో పాటు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను.. లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రీసర్వే, జాతీయ రహదారుల కోసం భూ సేకరణ, హౌసింగ్, రెవెన్యూ, వ్యవసాయ అనుబంధ రంగాలు, పిఆర్ అండ్ ఆర్ డి, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.పుట్టపర్తి కలెక్టరేట్లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ టీఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా విసి ద్వారా.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలనే లక్ష్యం మేరకు అధికారులు నిబద్ధత, బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు సకాలంలో బిల్లులు అందేలా.. సచివాలయ బిల్డింగులు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల పంటలను ఈ- క్రాపింగ్ నమోదు తప్పక చేయించాలన్నారు. ఇంకా వివిధ ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చీఫ్ సెక్రటరీ జిల్లాల కలెక్టర్ లు, జెసిలు, జిల్లా అధికారులకు దిశ నిర్దేశించారు.సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సూచనలు, ఆదేశాల మేరకు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు.. ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలని ఆదేశించారు.జిల్లాలో రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని, ఎక్కడ పెండింగ్ లేకుండా స్టోన్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ, భూ రికార్డుల స్వచ్ఛీకరణ పనులను అన్ని జిల్లాల్లో వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ కోసం చేపడుతున్న భూ సేకరణ, పరిహారం ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వేసవి సీజన్ ను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో.. తాగునీటి అవసరాలకు ఎలాంటి కొరత లేకుండా మంచినీటి పథకాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పశు సంవర్ధక శాఖ పరిధిలో లైవ్ స్టాక్ పెంపుదల, గ్రామ సచివాలయాలు, ఆర్.బి.కె, హెల్త్ క్లినిక్ లు స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అన్ని అంశాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ విజయ్ కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామకృష్ణ, డ్వామా పిడి రామాంజనేయులు, పీఆర్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిసిఓ కృష్ణనాయక్, ఏపిఎంఐపి పిడి సుదర్శన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, డీపీఓ విజయ్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, పశుసంవర్ధక జెడి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కొండూరు మల్లికార్జున మృతి

విశాలాంధ్ర-లేపాక్షి: హిందూపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు కొండూరు మల్లికార్జున (58) గుండె పోటుతో మృతి చెందారు. గురువారం ఉదయం లేపాక్షిలోని ఆర్డీహెచ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బసవ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతేకాకుండా బస్టాండు నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీలో కూడా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంకు హాజరై వేదిక మీద కూర్చున్నారు. ఒక్కసారిగా ఆయనకు చెమటలు రావడంతో అక్కడున్న వారు గమనించి నీటిని తాగించారు. వెంటనే అక్కడి నుండి ప్రథమ చికిత్స కోసం లేపాక్షి ప్రభుత్వ ఆసుపత్రికి తీసికెళ్లారు. పరిస్థితి విషమంగా వుండడంతో అక్కడి నుండి అంబులెన్సులో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. హిందూపురం నుండి సొంత గ్రామం కొండూరుకు తీసుకు వచ్చారు. అయితే మృతినికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రాజకీయ నేపథ్యం.....లేపాక్షి మండలం కొండూరు గ్రామానికి చెందిన మల్లికార్జున 1999లో మొట్టమొదటి సారిగా తెలుగు దేశం పార్టీలో సభ్యుత్వం తీసుకుని రాజకీయ రంగ ప్రవేశం చేసారు. 2001లో కల్లూరు ఎంపిటీసీ సభ్యుడిగా గెలుపొంది లేపాక్షి ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. కొన్ని కారణాల వల్ల 2003 వరకు మాత్రమే ఎంపిపిగా కొనసాగి పార్టీకి, పదవికి రాజీనామా చేసారు. తెలుగు దేశం పార్టీ నుండి 2019లో వైఎస్సార్సీపీలోకి చేరారు. అక్కడ కూడా పార్టీ అభివృ ద్ధికి, పార్టీ బలోపేతం కోసం కృషి చేసారు. పార్టి గుర్తించి 2021 జూలై నుండి 2022 జూలై వరకు హిందూపురం మార్కెట్ కమిటి చైర్మన్ గా పనిచేసారు. ఇతని కాలవ్యవధి పూర్తి కావడంతో రాజకీయ జోక్యం చేసుకోకుండా సేవాకార్యక్రమాలకు అంకితమయ్యారు. అయితే నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ నూతన దేవాలయాలు నిర్మించిన పురాతన దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలందించి మంచి మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నాడు.

వీరశైవులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-లేపాక్షి: సమాజంలో వీరశైవులు అన్ని రంగాల్లోను రాణించాలని, వీరశైవులు ఐక్యత సాధించిన రోజే ప్రభుత్వాలు తమను గుర్తించడం జరుగుతుందని తెలంగాణా రాష్ట్ర బసవతత్వ ప్రచారకులు మడపతి పేర్కొన్నారు. గురువారం ఉదయం లేపాక్షిలో బసవ జయంతి ఉత్సవాలు సంఘం ప్రతినిధులు నళినాక్షి, విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన బసవన్న చిత్రపటాన్ని కారుపై ఉంచి వీరభద్రస్వామి దేవాలయం నుంచి నంది విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంకు ముఖ్యఅతిథులుగా హిందూపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండూరు మల్లికార్జున హిందూపురం పట్టణ అధ్యక్షులు వీరభద్రప్ప, కర్ణాటక రాష్ట్ర బసవతత్వ ప్రచారకులు సచ్చిదానంద ప్రభు హాజరయ్యారు. అనంతరం 'బసవేశ్వర వచనామృతం' పేరుతో తెలుగులో రాసిన బసవన్న వచనాల పుస్తకాలను అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భద్రావతి అక్క మహాదేవి. సంఘం సంచాలకులు బసవరాజయ్య, వీరశైవలింగాయత్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, స్థానిక నాయకులు సూర్యప్రకాష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ నందు ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ, ఎం ఎస్ పి కమిటీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలో ఏకగ్రీవంగా ఎంపిక కావడం జరిగింది. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలో అధ్యక్షులుగా గజ్జల పవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా సాకే రవితేజ, ప్రధాన కార్యదర్శిగా గజ్జల నితిన్ కుమార్, గౌరవాధ్యక్షులుగా గజ్జల శివప్రసాద్, సభ్యులుగా మట్టి రామస్వామి, మట్టి హరికుమార్, ఎస్. ధనుంజయ్, నాగేపల్లి అరవింద్, మట్టి రామ్మూర్తిలు, శేఖర్, శివా, బన్నీ, లింగమయ్య, ప్రభాస్, ప్రసన్న కుమార్ ఎంపికయ్యారు. అదేవిధంగా ఎం ఎస్ పి నూతన కమిటీలో బూదెప్ప, గజ్జల రామాంజనేయులు, గజ్జల నరసింహ వరప్రసాద్, సుధాకర్, నల్లప్ప, కామేష్, నర్సింహులు, నాగప్ప, నారాయణ ఎంపికయ్యారు.

అశ్వవాహనంలో దర్శనమిచ్చిన చెన్నకేశవుడు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా గురువారం స్వామివారు సాయంత్రం అశ్వ వాహనంలో పట్టణ పురవీధులలో ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్, గుణ శేఖర్ స్వామి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉభయ దాతలైన దేశాయి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ఉషారాణి, దేశాయి సత్యనారాయణ రావు, వెంకట్ నిఖిల్, లిఖిత, ఇందిరా, లయన్ జగ్గా వేణుగోపాల్, తేజస్విని, జగ్గా బాల స్వరూప్, వాణి, జగ్గా మోహన్ రాయల్, సరళ దేవి, కలవల శ్రీనివాసులు, శర్వాణి, య దాలం కమలాకర్, ఉష, మేడ రవిచంద్ర ప్రసాద్ ల పేరిటన అర్చనతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా స్వామివారి ఎదుట ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సత్కరించారు. తదుపరి ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవ వేడుకలు మే 7వతేదీ తో ముగుస్తాయన్నారు. ఆలయ డైరెక్టర్లు జగ్గా జయలక్ష్మి, పోరాల్ల పద్మావతి, సత్రశాల సత్యనారాయణ, సౌందర్య లహరి సునీత, గిర్రాజు మహాలక్ష్మి, అన్నమయ్య సేవా మండలి పోరాల్ల పుల్లయ్య, వారి శిష్య బృందం, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

సరిహద్దు చెక్‌పోస్టులు తనిఖీ

విశాలాంధ్ర - అగళి : మండలంలోని కర్ణాటక సరిహద్దు పి. బ్యాడిగిరా గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్పోస్టును పెనుగొండ డిఎస్పి హుస్సేన్ పీరా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈనెల 10వ తేదీన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల జరుగుతున్నా సందర్భంగా సరిహద్దు ప్రాంతంలోని చెక్పోస్టులను తనిఖీ చేస్తున్నట్లు డీఎస్పీ హుస్సేన్ పీరా, సిఐ సురేష్ బాబు తెలిపారు. అనంతరం డిఎస్పి స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరుకొని రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను ఎస్ఐ లావణ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఎస్పీ వెంట, సిఐ సురేష్ బాబు, ఎస్ ఐ లావణ్య, ఏ ఎస్ ఐ లు శ్రీరాములు, బషీర్, కానిస్టేబుల్, హోంగార్డు తదితరులు ఉన్నారు.

ఆరోపణలు అవాస్తవం

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ముందు ఓరువాయి పంచాయితీకి చెందినవార్డు మెంబర్లు, వాలెంటర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి చేసినటువంటి ఆరోపణల్లో వాస్తవంలేదని సీనియర్ నాయకులు నరసింహారెడ్డి అన్నారు. గురువారం తననివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయితి పరిధిలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన వాలింటెర్ ను అధికారులు తొలగించారని ఎవ్వరి ప్రమేయం లేదన్నారు. మొన్న జరిగిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో వీధిలైట్లు, రోడ్లు, విద్యుత్ స్తంభాలుతో మరిన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందిస్తూ అధికారులకు ఆదేశాలుజారీ చేశారని, ఇప్పటికే అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు.

ఘనంగా జ్యోతుల మహోత్సవం

విశాలాంధ్ర - హిందూపురం: హిందూపురం రూరల్ పరిధిలోని బేవనహళ్లి పంచాయతీ నక్కలపల్లి గ్రామంలో, గురువారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఘనంగా జ్యోతుల మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా లక్ష్మీనరసింహస్వామి జ్యోతులను మోసే వారు ఉపవాస దీక్షతో గ్రామంలో పురవీధుల గుండా వెళ్లి సాయంత్రం ఐదు గంటలకు శ్రీనరసింహ స్వామి దేవాలయం నందు జ్యోతులను సమర్పించి మొక్కుబడును తీర్చుకున్నారు. గ్రామ పెద్దలు ప్రజలు తో పాటు చుట్టూ గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: కోడూరు - అనంతపురం ఎన్.హెచ్ 47 జాతీయ రహదారి లో మండల పరిధిలో అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు.. సిఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు... మండల పరిధిలోని ఎన్ హెచ్ 47 జాతీయ రహదారి బుద్ధ పల్లి కి వెళ్ళు దారిలో ఒక కల్వర్టు కింద (మోరి కింద) గుర్తుతెలియని మగ వ్యక్తి అనుమానాస్పదంగా వృత్తి వాతపడ్డ శవం ఉన్నట్లు గుర్తించామని, ఈ ఇతని వయస్సు 30 నుండి 35 సంవత్సరాల లోపు ఉంటుందని,చనిపోయిన వ్యక్తి బ్లూ జీన్స్ ప్యాంట్, పాచి కలర్ ఫుల్ హ్యాండ్స్ టీ షర్ట్ ధరించి ఉన్నాడని, మృతి చెందిన వ్యక్తికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని సిఐ సుబ్బరాయుడు తెలిపారు.

ఎమ్మెల్యే పై దాడి దారుణం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మాజీ మంత్రి పెనుగొండ ఎమ్మెల్యే కురుప సామాజిక వర్గానికి చెందిన మాల గుండ్ల శంకరనారాయణ రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేకనే కొందరు అగ్రవర్ణాలకు చెందినవారు భౌతిక దాడులు దిగడం దారుణమని, హేయమైన చర్య అని కురుబ సంఘం నాయకులు కోటి వెంకటేష్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పాముల రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమి గురుమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కురుబ కళ్యాణ మండపంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వచ్చినప్పుడు కూడా ఇదేవిధంగా అవమానం చేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చూడాలని తెలిపారు. ఇలాగే దాడులు కొనసాగితే జిల్లావ్యాప్తంగా ఉన్న ఎనిమిది లక్షల మంది కులస్తుల యొక్క ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు, దేవర సూరి, కోటి బాబు, కత్తి నాగన్న, శివ, ముసుగేశ్వరయ్య, కమలాకర్ పేర్కొన్నారు.